
# ఇక చాలించు!



**సమాజంలో మానవత్వ విలువలు అడుగంటిపోతూ; స్వార్థం పెరిగిపోతుండడం పట్ల కప్పగంతుల పడే ఆవేదన ఆయన కథలలో ద్యోతక మవుతుంది. ఆధునిక నాగరికత తెచ్చిపెట్టిన పాదార్థిక విలువలు భారతీయ జనజీవనాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తున్నదీ ఆయన కథలు వెల్లడిస్తాయి.**

"ఒరేయ్ చక్రం. పూలమొక్కల అంట్లు కొనుక్కు రమ్మని అర్ధాంగిగారి హుకుం. నీకు వాటి నాణ్యత తెలుసుగదా! నర్సరీ గార్డెన్స్‌కు నాతో రావాలి." క్రాంతి అన్నాడు.

మా ప్రాంతంలో నర్సరీ గార్డెన్స్‌కి ఒక ఊరు పెట్టింది పేరు. అయితే ఆ ఊరు వెళ్లడం నాకు ఇష్టంలేదు. కానీ మద్రాసునుంచి వచ్చిన బాల్య మిత్రుడి చిన్న కోరికను కాదనడం ఎలా?

క్రాంతి అసలు పేరు కోటేశ్వరరావు. చదువు సంధ్యలు పెద్దగా అబ్బలేదు. మద్రాసుకు పారిపోయి సినిమా ఫీల్డులో చాలా రంగులు మార్చాడు. వేషాలు వేశాడు. కానీ ఎందులోనూ ఎక్కిరాలేదు. ఎవరో జ్యోతిష్కుడి సూచనమీద ఈమధ్య పేరు మార్చుకొన్నాడు. అదృష్టం కలిసివచ్చింది. జీవితంలో ఎప్పుడూ ఒక్క కథకాని, నాటకంకాని రాయకుండానే నేరుగా సినిమా రచయిత అయి కూర్చున్నాడు. మొదటి సినిమా హిట్ కావడంతో పాపులర్ రచయిత అయ్యాడు. డబ్బు సంపాదించాడు. మద్రాసులో చిన్న ఇల్లు కట్టాడు. ఆ యింటి ఆవరణలో తోట పెంచడం స్టేటస్ సింబల్ కదా! ఏదో సినిమా పనిమీద ఇక్కడికొచ్చి ఆ పని పెట్టుకున్నాడు.

"ఏమిటోయ్ ఆలోచిస్తున్నావ్? కారులో వెళ్ళి కారులో వచ్చేద్దాం ఆలస్యం చెయ్యక పద పద."

కారులో వెళ్ళడం నాకసలు ఇష్టంలేదు. అందులోనూ అద్దెకారులో! అయినా తప్పేదేముంది?

కారులో వెళ్తుంటే మనసులో ఏవో చిత్రాలు.. సన్నివేశాలు..

"ఏమిటోయ్ అలా ఉన్నావు? త్వరలో తీయబోతున్న నా సినిమా కథ చెప్పనా? విని నీ అభిప్రాయం చెప్పాలిసుమా!" నా మూడ్ గ్రహించి అన్నాడు.

చిన్నప్పటినుంచి నేను సాహిత్యాభిలాషిని. తెలుగు, ఇంగ్లీషు కథలు, నవలలు చదవడం నా హాబీ. నా విమర్శనాస్త్రాలు పదునైనవి. సినిమాలంటే.. ఆ కథలంటే ఎలర్జీ. ఈ విషయాలన్నీ క్రాంతికి తెలుసు.

అతను చెప్పిన కథకు గుండెకాయ కాదుకదా, కనీసం కాళ్ళు చేతులు కూడా లేవు. కానీ 'పేదలు.. ధనికులు..దోపిడీ..ప్రజలు.. విప్లవం..హక్కులు..' లాంటి పదాలు మాత్రం సందర్భ రహితంగా అతని కథలో స్వేచ్ఛగా దొర్లాయి.

చిరాకేసి మధ్యలో కట్‌చేశాను.

"అబ్బాయ్ క్రాంతీ. నీవు నా ఫ్రెండ్‌వి. అంతవరకు అంగీకరిస్తాను. గౌరవిస్తాను. కానీ నువ్వో రచయితవంటే అంగీకరించలేను. నీ సినిమా కథల ద్వారా పేదల నుద్ధరిస్తానంటే అసలంగీకరించను. మాటలద్వారా, అరుపుల ద్వారా పేదలను ఉద్ధరించలేరు. విప్లవాలు రావు. మీ సినిమా వాళ్ళంతా విప్లవం ముసుగులు కప్పుకొన్న బడావ్యాపారులు. స్వార్థపరులు. ధనవంతులు మాత్రమే పేదల్ని దోపిడీ చేస్తారన్నది పాతమాట. అవకాశం దొరికినవాడల్లా దోపిడీ చేస్తాడన్నది కొత్త సత్యం. ఇందుకు ఉదాహరణలు ఎన్నయినా ఇవ్వవచ్చు. అసలు నీ కథలో పునాదే తప్పు."

"ఉన్నాయనగానే సరికాదు. ఆ ఉదాహరణలేవో కొన్ని చెప్పాలి మరి!"

నాకతడి దుర్బుద్ధి అర్థమయింది.

"ఎందుకుట! ఉదాహరణలుగా నేను కథలు చెప్తే వాటిని నువ్వు తస్కరించి పేరూ డబ్బూ కొట్టేద్దామనా? నన్ను ఎవరు ఏ విధంగా ఎక్స్‌ప్లాయిట్ చేయడాన్నీ నేను సహించను. ఆ విషయం నీకు బాగా తెలుసు."

"సినిమా వాళ్లంతా చోరశిఖామణులనుకోవడం ఘోరంరా."

"ఎలా? నీ హిట్ సినిమాలో ఏ సన్నివేశాలు ఎందులో నుంచి కాపీకొట్టావో చెప్పమంటావా? ఏ డైలాగుల్ని ఎక్కడినుంచి సేకరించావో చెప్పనా? నాదగ్గర పతివ్రతుడి వేషాలెయ్యకు."

"నమస్కారం బాబూ. నీతో వాదించను. చెంప లేసుకుంటున్నాను."

అవసరమైతే కాళ్లు.. లేకపోతే జుట్టు.. సినిమా కల్చర్ అది!

ఈ గొడవలో కారు నర్సరీ గార్డెన్స్ ఊరు ఎప్పుడు చేరుకుందో గుర్తించలేదు.



చిత్రాలు: పి.యస్.బాబు

ఆ ఊరికి రోడ్డే సెంటరు. రోడ్డుమీద ఆపాడు కారును

"మల్లెపూలు. మల్లెపూలు.. దండ రెండు రూపాయలు."

చిన్న చిన్న పిల్లలు కారుచుట్టూ మూగారు. మొహాలు ముందుకు తీసుకొచ్చి దండలు నిలువుగా ఊగించసాగారు.

ఇంతలో అక్కడికొక వ్యక్తి వచ్చాడు. చినిగిన గుడ్డలు, పెరిగిన గడ్డం.

"మోసం బాబూ. ఆ దండ అర్ధరూపాయి. మా గౌరి వస్తుంది ఉండండి బాబూ. మీ కెన్ని దండలు కావాలంటే అన్ని ఇస్తుంది."

ఇంతలో అటునుంచి ఒక బస్సు వచ్చి ఆగింది.

బిలబిలమంటూ పిల్లలంతా అటు పరుగులు తీశారు.

"మల్లెపూలు.. పందిరి మల్లెపూలు.. దండ రెండు రూపాయలు.."

ఇంతలో ఇటునుంచి ఒక బస్సు వచ్చింది.

**బిలబిలమంటూ పిల్లలంతా అటు పరుగులు తీశారు. "మల్లెపూలు... పందిరి మల్లెపూలు... దండ రెండు రూపాయలు." ఇంతలో ఇటునుంచి ఒక బస్సు వచ్చింది.**

మళ్లీ ఈ బస్సు దగ్గరికి పరుగులు తీశారు మల్లెపూల పిల్లలు.

"మల్లెపూలు.. పందిరి మల్లెపూలు.. దండ రెండు రూపాయలు.."

బస్సుల మీదికి ఎగబడ్తున్నారు-మల్లెపూదండలతో.

ఇంతలో ఆ గడ్డం ముసలాడు వెర్రిచూపులు

చూస్తూ రోడ్డుమీద కూలబడ్డాడు.

"చచ్చిపోతారే తల్లుల్లారా. బస్సుల కింద, లారీల కింద పడి నలిగి పచ్చడయిపోతారే! పావలా డబ్బుల కోసం పరుగులెత్తకండే చిన్నిపాపల్లారా. అదుగో.. గౌరి చెప్తోందే. వినండి. ఆఁ... వినండి." అతను అరుస్తున్నాడు, ఏడుస్తున్నాడు. ఏడుస్తూ అరుస్తున్నాడు.

"ఎవరతను? పిచ్చోడా?" క్రాంతి అడిగాడు.

"ఊఁ. కాని ఆ పిచ్చి వెనుక చాలా కథవుంది."

ఆ పిచ్చోడు హఠాత్తుగా లేచి పరుగెత్తుకుంటూ మా కారు దగ్గరకొచ్చాడు.

"బాబూ..పోలీసులు నన్ను తరుముకుంటూ వస్తున్నారు. అదుగో.. అదుగో.. గౌరిని నేను చంపలేదు బాబూ... కారులో ఆ అమ్మనెవరినో కూడా నేను చంపలేదు. మీరైనా వారికి చెప్పండి బాబూ.. లేకపోతే నన్ను జైల్లో కుక్కుతారు."

అలా అంటూ పిచ్చోడు నావైపు చూశాడు.

**"గౌరి చచ్చిపోయిందా కారుకింద పడి!" ఆనందంతో ఒక్క ఉదుటున లేచి బయలుదేరాడు లింగయ్య. కళ్ళముందు వందరూపాయల కట్టలు నాట్యం చేశాయి.**

మంచు మనిషిలా కూలిపోయాడు క్షణంలో.

"డ్రయివర్-కారు-పోనియ్.."

...............

"మల్లెపూదండలు .... కనకాంబరాలు."

బస్సు ఆగీ ఆగకముందే చిన్నచిన్న పిల్లలు బిలబిలమంటూ బస్సు చుట్టూ మూగి అరవసాగారు. కొందరు చిన్న పిల్లలు బస్సులోకి దూసుకెళ్లి ప్రయాణీకులతో బేరాలు చేస్తున్నారు. మరికొందరు బస్సు టైరుపై నెక్కి పాసెంజర్స్‌కి దండలు అమ్ముకొంటున్నారు.

"ఈ దండ ఎంత?"

"అయిదు రూపాయలు."

"అయిదా?"

"ఎంతిస్తారు?"

"రూపాయి."

"మూడు రూపాయలిస్తారా?"

కండక్టర్ రైట్ చెప్పాడు.

"పోనీ రెండు..."

బస్సు కదిలింది.

"మూడు రూపాయలకు రెండిస్తావా?"

"తీసుకోండి. డబ్బులివ్వండి." దండల్ని పాసెంజర్‌కి ఇచ్చేసి బస్సుతోపాటు పరుగెత్తసాగిందో పిల్ల. బస్సును అరచేతితో ఆపమని బాదుతోంది. "డబ్బు లివ్వండి.." అని హడావుడిచేస్తూ బస్సుతో పరుగెత్తుతూ అరుస్తోంది.

లోపల పాసెంజర్ డబ్బులు జేబులోనుంచి తీసి లెక్కపెట్టి ఇవ్వడంలో తలమున్కలైవున్నాడు. దండల్ని చూసుకోలేదు. చివరికి మూడురూపాయల్ని కిటికీలోనుంచి కిందికి జారవిడిచాడు.

ఆ డబ్బును ఏరుకొంది ఆ పిల్ల. విజయగర్వంతో ఆమె మొహం వెలిగిపోతోంది.

"రెండు రూపాయలు లాభం." ఒక చిన్నపిల్ల దగ్గరికొచ్చి గర్వంగా అంది.

"ఎలా?"

"దొంగముండాకొడుకు. మూడు రూపాయల పెద్ద పందిరి మల్లెపూదండను రూపాయికి అడిగాడు."

"రూపాయిన్నరకు ఇచ్చావుగా?"

"ఆ! రమ్మని - తిమ్మన్న బంతికి! నేనిచ్చింది అర్ధరూపాయి దండలు. చిన్నతువ్వ మల్లెదండలు. అన్నీ పసిరిమొగ్గలే. వెధవను బోల్తాకొట్టించేశాను."

"ఆ!" నోరు వెళ్లబెట్టింది చిన్నపిల్ల.

"నువ్వు ఏమన్నా అమ్మావా?"

"ఊహు. ఎవరూ కొనలేదు. ఇవాళకూడా అయ్య చేత దెబ్బలు తప్పవు." చిన్నపిల్ల అమాయకంగా మొహంపెట్టి అంది. ఆమె గుండెల్లో భయం... దుఃఖం!

ఇంతలో ఏదో లారీ ఆగడంతో పరుగెత్తుకెళ్ళిపోయింది పెద్దపిల్ల.

చిన్నపిల్ల పేరు గౌరి. దిక్కులేని అనాథ. అయితే ఎవరో దూరపు బంధువు ఈ ఊరు తీసుకొచ్చాడు. అతని పేరు లింగయ్య.

ఆ ఊరు పూలతోటలకు ప్రసిద్ధి. దాదాపు ప్రతివారికి పూలతోకానీ, మొక్కల్తోకానీ ఏదో సంబంధం ఉంటుంది. లింగయ్యకు బ్రతుకుతెరువు పూలే. పూలతోటల్లో కూలిపని చేస్తాడు. పూలు గుత్తకు కొని మాలలు కట్టి



బస్సుల్లో, లారీల్లో పోయే ప్రయాణీకులకు అమ్ముతుంటాడు.

మాలలు కట్టడంలో లింగయ్య నేర్పరి. కొద్దిపూలతో పెద్దదండలా భ్రమింపచేసేలా మాల కట్టగలడు. పసిరిపువ్వులు, లేతమొగ్గలు వేటినీ వృథాపోనివ్వకుండా మంచి పూల చాటున గుచ్చి మాలల్ని చేయగలడు.

లింగయ్య ఆశపోతు. అతని ఆశకు అంతులేదు. ఆ ప్రాంతాల్లో రాత్రికి రాత్రి హఠాత్తుగా ధనవంతులైన వారు చాలామంది ఉన్నారు.

వారిలా తానూ ఒక్కసారి సిరి మూటగట్టుకోవాలని అతని తాపత్రయం. అందుకు అతను ఏం చేయడానికైనా సిద్ధమే.

గౌరిమీద ప్రేమతో అతనా పిల్లను చేరదీయలేదు.

ఆ సెంటర్లో ఎక్కువగా పిల్లలే పూలమ్ముతుంటారు. ముఖ్యంగా ఆడపిల్లలు. అందువల్ల చాలా లాభాలున్నాయి. ఆడపిల్లలని జాలి తలుస్తారు పాసెంజర్స్ కొందరు. వాళ్లు మోసంచేసినా ఉపేక్షిస్తారు. కాగా ఆడపిల్లలచేత దండలు అమ్మిస్తే, బిజినెస్ ఎక్కుస్తుందన్న సెంటిమెంట్ ఒకటి.

లింగయ్యకు ఆడపిల్లల్లేరు. అంచేత గౌరిని చేరదీశాడు.

దండలు అమ్మడంలో ఇతరులతో పోటీపడి గెలిచే టెక్నిక్కులను నేర్పాడు. పాసెంజర్స్‌ని ఎలా బోల్తా కొట్టించాలో వివరించి చెప్పాడు.

కానీ గౌరికి అతడి బోధనలు ఎక్కట్లేదు. ఎంత ప్రయత్నించినా ఇతరులు అనుసరించే బిజినెస్ టెక్నిక్కులు ఆమెకు చేతకాలేదు.

వస్తుతః ఆ పిల్ల నెమ్మదస్తురాలు. మంచిది. బస్సు ఆగీఆగకముందే అందరు పిల్లల్లా బస్సు మీదికి ఈగల్లా, దోమల్లా దండయాత్ర చెయ్యడం ఆమెకు నచ్చలేదు. అబద్ధాలు ఆడి జనాన్ని ఆకర్షించడం అసలు చేతకాలేదు. మోసపుబేరాలు చేయాలంటే మనసు గింజుకునేది.

"ఈ దండ ఎంత?"

రూపాయిదండ అది. మూడురూపాయలు చెప్పి రెండుకు అంటకట్టడం రివాజు.

"రూపాయి." నిజం చెప్పింది గౌరి.

దాంతో నిమిషంలో దండలు అమ్ముడయిపోయాయి.

బస్సులో నుంచి ఎగబడి లాక్కొన్నారు జనం.

డబ్బులు ఇచ్చినవాళ్లు ఇచ్చారు.

బస్సు కదిలిందాకా జేబులోనుంచి డబ్బులు తీస్తున్నట్లు నటించారు కొందరు.

బస్సు కదిలింది. దానివెనుక పరుగెత్తి డబ్బులు వసూలుచేసుకొనే శక్తి గౌరికి లేదు. అంచేత పాసెంజర్స్ ఆమెను మోసం చేసి పారిపోయారు.

తీరాచూస్తే ఆ రోజు ఇరవై రూపాయలు నష్టం.

లింగయ్య పనిష్‌మెంట్‌గా ఆమెకు మూడురోజులు తిండిపెట్టలేదు. నష్టం గుర్తుకొచ్చినప్పుడల్లా ఆమెను బాదాడు.

ఆ తర్వాత లింగయ్య అమ్మమన్న రేటుకు తగ్గించి ఎన్నడూ చెప్పలేదామె.

ఎందుకంటే ఎప్పుడు నిజం చెప్పాలన్నా లింగయ్య భీకరమూర్తి కళ్లముందు మెదిలేది.

మొత్తంమీద కొంత కాలానికి కొన్ని టెక్నిక్కులను నేర్చుకోగలిగింది.

అయినా అక్కడ పూలమాలలమ్మే పిల్లలు మహాఘటికులు. రోజుకో టెక్నిక్కును కనిపెడ్తుంటారు. మోసాలు చేస్తుంటారు. అవన్నీ వ్యాపార ధర్మాలని పెద్దలు వారికి నూరిపోశారు.

అలాంటి పనులు చేయలేని గౌరికి రోజూ లింగయ్య చేతిలో దెబ్బలే.

ఈ రోజు ఒక్క మాలైనా అమ్మలేకపోయింది. మండిపడ్డాడు లింగయ్య.

"ఇంత మంచితనమయితే మట్టిగొట్టుకుపోతావే ముండా. తేరగా తింటానికొచ్చావా?" అంటూ ఆమెను స్పృహతప్పి పడిపోయేలా కొట్టాడు.

..............

రాత్రంతా నిద్రపట్టలేదు గౌరికి. ఆకలిబాధ, దెబ్బల బాధ. ఈ రెంటికీమించి మనోబాధ! ఈ బాధల్లోనుంచి సమస్య.

బ్రతకడమా? చావడమా?

బ్రతకతల్చుకుంటే వ్యాపార టెక్నిక్కులు నేర్చుకోవాలి. అందరిలా అబద్ధాలు ఆడాలి. మోసాలు చేయాలి. లింగయ్యకు లాభాలు సంపాదించి పెట్టే సాధనం కావాలి.

ఆ పనులు చేతకాకపోతే చావాలి. అంతేకాని ప్రతి రోజూ ఇలా చస్తూ బ్రతకడం నిరర్థకం.

మర్నాడు ఉదయం మల్లెదండలిస్తూ హెచ్చరించాడు లింగయ్య.

"ఈ రోజు దండలన్నీ నేను చెప్పిన ధరకు అమ్మితేనే తిండి. లేకపోతే బడితె విరుగుతుంది జాగ్రత్త."

ఆకలితోనే సెంటర్‌కి చేరింది.

"మల్లెపూలు.. పందిరి మల్లెపూ దండలు... ఇప్పుడే తోట నుంచి కోసిన పూల దండలు.. దండ రూపాయి.. కారు చౌక..." ఆకలితోనే పెద్దగా అరిచింది. ఆకలి వల్లనే విజృంభించి బస్సుల దగ్గర అంతా తానే అయి తిరిగింది.

"ఏమిటేవ్ - ఆ అరుపులేమిటి? కేకలేమిటి? దయ్యంపట్టిందా?" కుళ్లు మోతుతనంతో కొట్లాడారు కొందరు పిల్లలు.

సూర్యుడు నడినెత్తిమీదకొస్తున్నాడు. కడుపు ఆకలితో నకనకలాడిపోతోంది.

సరిగ్గా అప్పుడే రాజమండ్రి నుంచి అమలాపురం వెళ్లే బస్సు వచ్చి రోడ్డుకు ఎడంవైపు ఆగింది. అందులో మల్లెపూల బుట్టలు లోడ్ చేస్తున్నారు.

అక్కడ బిజినెస్ అయిపుచ్చుకొంది గౌరి. ఇంతలో నరసాపురం నుంచి రాజమండ్రి వెళ్లే బస్సు వచ్చి అవతలి వైపు ఆగింది. అందులో డ్రయివర్, కండక్టర్ పూలు ముష్టెత్తుకోడానికి బస్సు దిగి ఎగుమతి కొట్టు దగ్గరికెళ్లారు.

ఆ బస్సు వచ్చీరాగానే అందరికన్నా ముందుగా తూనీగలా లోపలికి దూసుకుపోయింది గౌరి. చకచకా బేరాన్ని కొనసాగించింది.

ఇంతలో రాజమండ్రి నుంచి వెళ్తున్న లారీ ఒకటి అమలాపురం బస్సుని ఓవర్‌టేక్ చేసి వెళ్లి అల్లంత దూరంలో ఆగడం ఆమె గమనించింది. అందులో ఎవరో పాసెంజర్స్ కూడా ఉన్నారు.

మెరుపువేగంతో ఆమె బస్సు దిగింది. దిగుతుండగా ఆకలితో శరీరం తూలింది. అయినా లెక్కచెయ్యలేదామె.

లారీ దగ్గరికి అందరికన్నా ముందుకు చేరుకోవాలన్న ఒకే ఒక్క లక్ష్యంతో రోడ్డుకు అడ్డంగా పడి పరుగుతీసింది.

సరిగ్గా అప్పుడే రాజమండ్రి వైపు వెళ్తున్న ఒక కారును ఆమె ఆ హడావుడిలో వెళ్లి ఢీకొన్నది.

కారుతోపాటే గౌరి జీవితమూ అక్కడే ఆగిపోయింది.


మల్లెపూల మాలలు కారుకింద పడి పచ్చడి అయ్యాయి. డబ్బులు చెల్లాచెదరుగా పడిపోయాయి.

..............

"గౌరి చచ్చిపోయిందా కారుకింద పడి!" ఆనందంతో ఒక్క ఉదుటున లేచి సెంటర్‌కి బయలుదేరాడు లింగయ్య. అతని కళ్లముందు వందరూపాయల కట్టలు నాట్యం చేస్తున్నాయి.

"ఒరేయ్, రంగన్నా ఆదెయ్యా వరహాలూ, సత్తెయ్యా.. గౌరి.. నా గౌరికి ఏక్సిడెంట్ అయ్యిందంట్రా! సచ్చిపోయిందంట. రండిరా.. రండి."

లారీకింద, కారుకింద కోడిపిల్ల పడి చస్తేనే ఊరివాళ్లంతా ఏకమై నానా గంద్రగోళం చేస్తారు. నష్ట పరిహారం ఇబ్బడికి ముబ్బడిగా గుంజుతారు.



"అయ్యా... మీరు కనికరించండి. ఒక నిండు ప్రాణాన్ని కాపాడండి. ఎలాగైనా మమ్మల్ని త్వరగా రాజమండ్రి చేర్చే ఏర్పాటు మీరే చేయండి."

అంతసేపు ట్రాఫిక్ ఆగిపోవాల్సిందే!

అలాంటిది కారుకింద పడి చచ్చిపోయింది కోడిపిల్ల కాదు. ఒక ఆడపిల్ల.

అందులోనూ లింగయ్య తాలూకు పిల్ల.

లింగయ్య అక్కడికి చేరేసరికి కారుచుట్టూ జనం మూగివున్నారు.

అమలాపురం వెళ్లే బస్సు, రాజమండ్రి వెళ్లే బస్సు, రాజమండ్రినుంచి వస్తూ పూలదండలకోసం ఆగిన లారీ తమ దారిన తాము ఎప్పుడో వెళ్లిపోయాయి.

కొత్తగా వస్తున్న వాహనాలు రోడ్డుమీద ఉన్న జనాన్ని తప్పించుకొని వెళ్లడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నాయి. హారన్‌లు, రకరకాల ధ్వనులతో మోగుతున్నాయి.

కొన్ని స్కూటర్లు, చిన్నకార్లు ఎలాగో తప్పించుకొని వెళ్లిపోతున్నాయి.

"ఏట్రా అలా సూత్తా నిలబడ్డారు? నా బిడ్డ పేణానికి యిలువేం లేదా? నాకు యిలువేం లేదా? ట్రాఫిక్‌ను ఆపుసేయకుండా సోద్దెం సూత్తా నిలబడడం మీకు దరమమంట్రా?"

అప్పటికి తమ కర్తవ్యాన్ని గుర్తించారు కారుచుట్టూ పోగైన గ్రామజనం.

రోడ్డుకు అటూ ఇటూ అడ్డంగా పెద్దపెద్ద రాళ్లను తెచ్చిపడేశారు.

క్షణంలో ఎటు వాహనాలు అటు నిలిచిపోయాయి. వాహనాలలో జనం దిగి కారుదగ్గరికి చేరుకొంటున్నారు.

కారులోపల వెనుక సీట్‌లో ఒక యువతి బాధతో బిగ్గరగా అరుస్తోంది. ఏడుస్తోంది.

ఆమె ముసలి తల్లి, భర్త ఆమెను ఓదారుస్తున్నారు. ధైర్యం చెప్తున్నారు.

"అయ్యా. ఆమె నా భార్య. జబ్బుతో బాధపడ్తోంది. అత్యవసరంగా రాజమండ్రి తీసుకెళ్లమన్నారు డాక్టర్లు. మధ్యలో మా దురదృష్టం కొద్దీ ఇలా జరిగింది. అందుకు నేను చాలా చింతిస్తున్నాను. దయచేసి మమ్మల్ని వెళ్లనివ్వండి. ప్లీజ్" భర్త జనానికి చేతులెత్తి నమస్కరిస్తూ అన్నాడు.

"నా బిడ్డను సంపేసి మీ దోవన మీరు ఎల్తారా? ఏం న్యాయమండీ?"

"నేను ఉండి ఏం చేయగలనో చెప్పండి చేసే వెళ్తాను. ఆ పసిపిల్ల కొన ప్రాణంతో ఉన్నా నేను హాస్పిటల్‌కి తీసుకెళ్లి ఉండేవాడిని. దురదృష్టవశాత్తు చనిపోయింది..."

"కారు మీదేనా?"

"నాదా! కాదండీ."

"పోనీ ఎవరిది? అదన్నా చెప్పండి."

"అదికూడా నాకు తెలియదండీ. రాజమండ్రి వెళ్లడానికి ఏదో ఒక వాహనం కోసమని నేను మా ఊరి సెంటర్లో వెతుకుతుంటే దైవమే పంపినట్లు ఈ కారు పైనుంచి వచ్చింది. బాడుగ బేరమాడుకొని ఎక్కివస్తున్నాము. ఈ కారెవరిదో, ఆ వివరాలు డ్రయివర్ నడిగితే తెలుస్తాయి గదా?"

"డ్రయివరా? అతనెక్కడున్నాడింకా? ఎప్పుడో పారిపోయి ఉంటాడు."

భర్త గుండెల్లో ఒక్కసారి పిడుగు పడ్డట్లయింది.

"మరిప్పుడెలా? మేము త్వరగా వెళ్ళకపోతే ఆమె చచ్చిపోతుంది. అయ్యా.... మీరు కనికరించండి. ఒక నిండుప్రాణాన్ని కాపాడండి. ఎలాగైనా మమ్మల్ని త్వరగా రాజమండ్రి చేర్చే ఏర్పాటు మీరే చెయ్యండి. నాకేం తోచడంలేదు. పిచ్చెక్కుతోంది." భర్త నేలమీద కూలబడి జుట్టు పీక్కొని రోదించసాగాడు.

ఇంతలో కారులోపల ఉన్న భార్య బాధతో మెలితిరిగిపోతూ ఏడుస్తోంది.

"డ్రయివర్ పారిపోయాడు. కారు ఎవరిదో తెలియదు. మధ్యలో కారులో ప్రయాణంచేసే పాసెంజర్స్‌ని బాధపెడ్తే ఎలాగండీ? ఆమె కండిషన్ సీరియస్‌గా ఉన్నట్లుంది. ఆమెకేమన్నా అయితే ఎవరు బాధ్యులు? ముందామెను రాజమండ్రికి పంపేయడం ధర్మమండీ. ఏక్సిడెంట్ కేస్ సంగతి

తర్వాత చూసుకోవచ్చు.'' ఆగిపోయిన బస్సుల్లోని ఒక పాసెంజర్ ఎవరో అన్నారు.

"ఆమెను రాజమండ్రికి నేను క్షణంలో నా లారీలో తీసుకెళ్తాను. ముందామెను వదలండి. నా లారీని పోనియ్యండి." ఎవరో లారీ డ్రయివర్ ముందుకొచ్చాడు.

"నువ్వేమంటావు లింగయ్యా? ఆ ఆడకూతురు యీడ చచ్చిపోతే ఆ పాపం మనకు చుట్టు కొంటుందేమో ఆలోచించు." ఆ వూరి పెద్దల్లో ఒకాయన అన్నారు.

"అయితే నా గౌరిని నంపిన పాపం ఎవరికి నుట్టుకొంటుందంట! అదికూడా నువ్వే సెప్పు యీరయ్య మామా ఊరందరికీ ఒక న్యాయం, నాకొక న్యాయ మూనా? నచ్చిపోయిన నా గౌరిని గురించి ఆలో సించరేం? నా నష్టాన్ని ఆలోసించరేం?"

లింగయ్య నిష్ఠురాలకు అంతా నిరుత్తరులయ్యారు.

"బాబూ ఆ లింగయ్య నంగతి మీకు తెలియదు. మీ బాధలు, కన్నీరు అతడిని కరిగించలేవు. మీ భార్యను త్వరగా రాజమండ్రికి తీసుకుపోవడానికి ఒక్కటే మార్గం. వాడి మొహాన ఎంతో కొంత పారేయండి.''

భర్త డబ్బు ఇవ్వడానికి సిద్ధపడ్డాడు. కానీ లింగయ్య బేరం కుదర్చలేదు. అతను దిగొచ్చేకొద్దీ ఇతను చెట్టెక్కి చిటారుకొమ్మన కూర్చున్నాడు.

అరగంట.. గంట..రెండుగంటల కాలం బేరసారాలమధ్య నలిగిపోయింది.

"అయ్యో. ఈ కారు యజమాని కోటీశ్వరుడయి ఉండాలి. కానీ అతను ఎక్కడో చల్లగా ఉన్నాడు. ఏక్సిడెంట్ చేసిన డ్రయివర్ మరెక్కడో హాయిగా ఉండివుంటాడు. నేను మామూలు మధ్యతరగతి మనిషిని. అయినా అవసరం నాది కనుక లింగయ్యగారి అధర్మానికి, ఆశకి ఇంతవరకు తలవంచాను. ఆ పెద్ద మనిషి చని పోయిన ఆ పిల్ల ప్రాణం విలువను గురించి మాట్లాడుతున్నాడు. కానీ మరణానికి క్షణక్షణం దగ్గరవుతున్న, బ్రతికివున్న మరో ప్రాణిని గురించి ఆలోచించడంలేదు. ఆయన ఆశకు అంతు, అన్యాయానికి హద్దు లేకపో వచ్చు. కానీ నా ఆర్థిక శక్తికి, సహనానికి హద్దువుంది. ఇక ఆ పిల్ల ప్రాణాన్ని నేను డబ్బుతో వెలగట్టను. నా భార్య ప్రాణాన్ని డబ్బిచ్చి కొనుక్కోనే ప్రయత్నం చేయను. బికాజ్ ఐ కెనాట్ బేర్ దిస్ ఎక్స్ప్లాయిటేషన్. ఈ దోపిడీని నేను భరించలేను.''

"ఆమె ఇంత ఆలస్యమయ్యాక కూడా బ్రతికితే అది భగవంతుడి దయ.

"కానీ ఆమె చనిపోతే మాత్రం ఆ పాపం.. లింగయ్యగారూ, మీది. మిమ్మల్ని చట్టం హంతకుడిని చేసి శిక్షించలేక పోవచ్చు. కానీ భగవంతుడే, మీ అంత రాత్మే మిమ్మల్ని శిక్షించక మానదు. గుర్తుంచుకోండి." భర్త జనాన్ని తప్పించుకొని వెళ్ళి రోడ్డువక్కన ఒక చెట్టుకింద కూర్చున్నాడు.

లింగయ్యకు భయం వేసిందప్పుడు. 'కొంపదీసి కాళ్లదగ్గరికొచ్చిన ఆ డబ్బుకూడా పోదుకదా?' చెట్టు దిగి వచ్చాడు.

కానీ అప్పటికే ఆలస్యమయిపోయింది.

కారులో మునలమ్మ ఘొల్లుమంది!

..............

కథ చెప్పడం ఆపాను నేను. క్రాంతి కాసేపు నిశ్శబ్దంగా ఉండిపోయాడు.

అప్పటికే పూల మొక్కల అంట్లను కారులో 'లోడ్' చేసేశారు. కారు బయలుదేరింది.

"కథ బాగానే ఉంది. కానీ పేదవాడైన లింగయ్య పాత్రను అలా విలన్‌గా మార్చడం బాగాలేదు.''

నాకు అతని అజ్ఞానానికి నవ్వొచ్చింది. విరగ బడి నవ్వాను. "పేదల్ని ఉద్ధరించడానికే పుట్టినట్లు 'పోజు' కొట్టడం ఇప్పుడు ప్రతివారికి 'ఫేషన్' అయింది. నిజానికి పేదల్ని ఎక్స్ప్లాయిట్ చెయ్యడంలో మీ సినిమా జీవులకు సాటి మరెవ్వరూ ఉండరు. పేదల పేరిట, పేదల కోసం సినిమాలు తీస్తున్నామంటూ ప్రచారం చేసు కొని డబ్బులు చేసుకునే సినిమా ప్రొడ్యూసర్లు, దర్శ కులు, కవులకి మించిన 'హిపోక్రాట్స్' యీ ప్రపంచంలో ఉండరు.''

"కోప్పడకు మరి!"

"కోప్పడడానికే నీకీ కథ చెప్పాను. నువ్వు తియ్యబోయే సినిమా కథంటూ ఇందాక చెప్పావే- ఆ కథ



మతిభ్రమించిన క్రాంతి ఇప్పుడు "సత్యాన్ని ధర్మాన్ని మానవత్వాన్ని రక్షించండి మహాప్రభువులూ" అంటూ కనిపించిన వాడినల్లా నిలేసి లెక్చర్ దంచుతున్నాడు.

అబద్ధాల పుట్ట. అసందర్భాల గుట్ట. కానీ ఆ కథలో లాగా ఈ కథలో మెయిన్ ఎలిమెంట్-ధనికుల, పేదల మధ్య స్పర్థ కాదు నాయనా. ధర్మం, మానవత్వం! ఎలాగైనా ధనాన్ని సంపాదించాలన్న కాంక్ష, మనిషిలో ధర్మచింతనను నశింపచేస్తుంది. మానవత్వాన్ని చంపేస్తుంది.''

"అంటే ప్రపంచంలో ఎక్స్ప్లాయిటేషన్ లేదంటావా?"

"ఎందుకు లేదు? అన్ని చోట్లా విలయ తాండవం చేస్తోంది. ఒకప్పుడు ధనవంతులకే పరిమితమైన ఈ జబ్బు ఇప్పుడు పేదలతో సహా అందరికీ పాకింది. ఎక్స్ప్లాయిటేషన్...ఎక్స్ప్లాయిటేషన్...ఎక్స్ప్లాయిటేషన్... ఎవ్వెరి వేర్ ఎక్స్ప్లాయిటేషన్...కానీ నువ్వు నేర్చుకొన్న ఎంగిలి సిద్ధాంతం-ఎక్స్ప్లాయిటేషన్ తత్వాన్ని మరింత పెంచుతుందేకానీ తగ్గించదు."

"సిద్ధాంతాల సంగతలా ఉంచు. లింగయ్య పాత్ర మీద సానుభూతి వచ్చేలా చేస్తే జనానికి కథ బాగా ఎక్కుతుంది కదా?"

"అందుకని-సత్యాన్ని చంపుతావా? యథార్థాన్ని తారుమారు చేస్తావా?"

"అంటే...?"

"నా కథలో లింగయ్య ఎవరనుకున్నావ్? ఇందాక కారు దగ్గరికొచ్చిన పిచ్చివాడు. అతడిని చూశాకే నీకతని కథని చెప్పాలనిపించింది. అతనికి పిచ్చెక్క డానికి కారణం ఎవరనుకున్నావ్? గౌరి చావుకు, కారులో రోగి చావుకు తానే కారణమన్న దోషభావన!"

క్రాంతిలో నేనాశించిన మార్పు రాలేదు. అంటే అతను నా కథను మార్చి ఎలాగైనా సొమ్ము చేసు కోవాలన్న ఆలోచనలో ఉన్నాడన్న మాట!

కారు మా ఇంటి దగ్గర ఆగింది.

"ఇక వెళ్లొస్తానేమ్. థాంక్స్ ఎ లాట్." క్రాంతి నాకు 'గుడ్‌బై' చెప్తూ అన్నాడు.

"వన్ మినిట్. నీ తొందరెందుకో నాకు తెలుసు. నీక్కావల్సింది దొరి కింది నాదగ్గర. కానీ నేను నీ నుంచి కోరుకొన్న మార్పు నీలో రాలేదు. అందుకే చివరగా మరొక్క నత్యం చెప్తున్నాను''

"ఏమిటి?"

"కారులో చచ్చిపోయిన ఆ రోగి ఎవరో తెలుసా?"

"ఎవరు?"

"నా భార్య."

క్రాంతి షాక్ తినలేదు.

"ఓ! అయామ్ సారీ ఫ్రెండ్"

అనిమాత్రం అన్నాడు పొడిగా.

కారు ఇంజన్ స్టార్ట్ చేశాడు డ్రయివర్.

"వన్ మోర్ మినిట్ ప్లీజ్. క్రాంతీ. నువ్వు నా కథలో నత్యాన్ని మార్చి ఎలాగోలాగ సొమ్ము చేసుకోవాలని ఆలోచిస్తున్నావని నాకు తెలుసు. కానీ నీకు నేను ఆ కథను చెప్పింది అలాంటి ప్రయోజనం ఆశించి కాదు. కనుక ఐ వారన్ యూ నౌ. హెూల్డాన్ దట్ సార్ట్ ఆఫ్ ఎక్స్ప్లాయిటేషన్...ప్లీజ్ హెూల్డాన్.''

"థాంక్యూ..." కారు కదిలి వెళ్లి పోయింది.

"లేకపోతే నీక్కూడా ఆ లింగ య్యకు పట్టిన గతే పడ్తుంది."

కారు కదిలాక నేనన్న ఆ మాటలు అతని చెవిలో పడ్డాయో లేదో నాకు తెలియదు.

కానీ ఆరు నెలల తర్వాత విడుద లయిన క్రాంతి సినిమా అట్టర్ ఫ్లాప్ అయింది.

మతి భ్రమించిన అతనిప్పుడు "సత్యాన్ని, ధర్మాన్ని, మానవత్వాన్ని రక్షించండి మహా ప్రభువులూ'' అంటూ కనిపించినవాడినల్లా నిలేసి లెక్చర్ దంచుతున్నాడు.

కానీ ఆ పిచ్చివాడి మాటలకు విలువే ముంటుంది? అతని గురించి తెలిసినవాళ్ళు అతనెందుకు అలా అయ్యాడో ఇతరులకు కథలు కథలుగా వివరిస్తుంటారు. ●